జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి






ఆదివారం 31 మే 2026 పేజీలు : 14




2 లో..

## ప్రమాదాల నివారణను అరికట్టాలి

# పరిశ్రమలలో కార్మికుల భద్రతే ప్రధాన లక్ష్యం

**డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశంలో కలెక్టర్ అనురాగ్ జయంతి**



**భువనగిరి, మే 30(ప్రజాజ్యోతి న్యూస్):**

పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశంలో కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో...మిగతా 2లో

# బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**స్నేహ మాక్ పార్లమెంట్ లో పాల్గొన్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె.నరసింహ**



2 లో..

## 40 వేల విలువగల వరిగడ్డి వాము దగ్ధం



**తుంగతుర్తి, మే 30, (ప్రజా జ్యోతి):**

బలంగా వీచిన ఈదురు గాలులకు స్తంభం పైన ఉన్న కరెంటు వైర్లు ఒకదానికి ఒకటి తగిలి మంటలు చెల్లరేగడంతో వరిగడ్డి మోపులు దగ్ధమైన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది.మండల కేంద్రానికి చెందిన షేక్ మీరా సాబ్ ఇటీవల తనకున్న నాలుగు ఎకరాల లో వరి సాగు చేశాడు, వరి కోసినానంతరము వరిగడ్డిమోపులను తన వ్యవసాయ క్షేత్రంలో మోపులుగా కట్టి నిలువ చేశాడు శనివారం సాయంత్రం బలంగా వీచిన గాలులకు కరెంటు స్తంభం పై ఉన్న తీగలు ఒకదానికి ఒకటి తగిలి మంటలు చెలరేగడంతో పక్కనే ఉన్న వరిగడ్డి వాముకు వ్యాపించడంతో మంటలు చెలరేగాయి

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశీలన..

**నూతనకల్ .. మే 30 (ప్రజా జ్యోతి):**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిని డాక్టర్ కోటిరత్నం శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి రికార్డులను, వ్యాక్సిన్ ను పరిశీలించి చూశారు.హెచ్ పి వి వ్యాక్సిన్ ను ఇంప్రూవ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి,సి హెచ్ ఓ చరణ్ నాయక్, హెచ్ ఎస్ చిన్ని, నర్సింగ్ ఆఫీసర్ ప్రియాంక పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి పెద్దపీట

- నల్గొండ మార్కెట్ కమిటీ అభివృద్ధికి సహకారం అందిస్తాం
- నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి
- కనగల్ సబ్ మార్కెట్ యార్డులో రూ. 1.25 కోట్లతో అభివృద్ధి పనులు
- మార్కెట్ కమిటీ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాలకు లింకు రోడ్లు
- మంత్రి కోమటిరెడ్డి సహకారంతో పలు అభివృద్ధి పనులు
- మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్



2 లో..

# ప్రమాదాల నివారణను అరికట్టాలి

## డి.ఎస్.పి శ్రీనివాస్ నాయుడు

**ఆలేరు మే 30 ప్రజా జ్యోతి**

నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ వాటిని నివారించేందుకు ప్రమాదాల ను అరికట్టించేందుకు అధికారులకు డి.ఎస్.పి శ్రీనివాస్ నాయుడు అవగాహన కల్పించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో రఘునాథపురం రోడ్డు నుండి మంతపురి రోడ్డుకు వెళ్లే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నందు వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున ప్రమాదాల నివారణకు ఆర్ అండ్ బి అధికారులతో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రమాదాల నివారణ కొరకు మున్సిపల్ శాఖల నుండి వెంటనే తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిఎస్పి ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ కృష్ణ, ఆలేరు సబ్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్, ఆర్ అండ్ బి ఏ ఈ కర్ణాకర్, మున్సిపల్ మేనేజర్ జగన్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలలో కార్మికుల భద్రతే ప్రధాన లక్ష్యం

## డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సమావేశంలో కలెక్టర్ అనురాగ్ జయంతి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలోని 33 ప్రమాదకర (హజార్డస్) పరిశ్రమల భద్రతా ప్రమాణాలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు, కాలుష్య నియంత్రణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. అన్ని పరిశ్రమలు తమ ఆన్‌సైట్ ఎమర్జెన్సీ ప్రణాళికలను వెంటనే సమర్పించాలని, క్రమం తప్పకుండా ఆన్‌సైట్ ఎమర్జెన్సీ మాక్ డ్రిల్స్, ఫైర్ మాక్ ఎక్సర్‌సైజులు నిర్వహించాలని ఆదేశించారు. పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలు, కాలుష్య నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఒక నెల తర్వాత అన్ని పరిశ్రమల యాజమాన్యాలతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి వాయు, నీటి, శబ్ద కాలుష్యంతో పాటు దుర్వాసన నియంత్రణ చర్యల అమలును సమగ్రంగా సమీక్షించనున్నట్లు తెలిపారు. ఫ్యాక్టరీల శాఖ, అగ్నిమాపక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పరిశ్రమలను సందర్శించి పరిశీలన నిర్వహిస్తారని, వారి నివేదికల ఆధారంగా పరిశ్రమలకు భద్రత, కాలుష్య నియంత్రణ పనితీరుపై ర్యాంకులు కేటాయిస్తామని పేర్కొన్నారు. సమీక్షా సమావేశానికి ముందు అన్ని పరిశ్రమలు స్వీయ అంచనా నివేదికలను సమర్పించాలని సూచించారు. పరిశ్రమల యాజమాన్యాలు, ఫ్యాక్టరీల శాఖ, అగ్నిమాపక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, జిల్లా యంత్రాంగం పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రమాదరహిత, కాలుష్య రహిత యాదాద్రి భువనగిరి జిల్లాను నిర్మించాలని సమావేశంలో నిర్ణయించారు. సమావేశంలో ఫ్యాక్టరీల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ కె.వి. శ్రీదేవి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, రెవెన్యూ, పోలీస్, పరిశ్రమల శాఖల అధికారులు, జిల్లాలోని 33 ప్రమాదకర పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.



# బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## స్నేహ మాక్ పార్లమెంట్ లో పాల్గొన్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 30(ప్రజాజ్యోతి):**



కిశోర బాలికలు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకాంక్షించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల వారోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం కలెక్టరేట్ లో స్నేహ మాక్ పార్లమెంట్ ను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,జిల్లా ఎస్పీ కె.నరసింహ,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టుదల, వ్యక్తిత్వ వికాసం, మంచి అలవాట్లతోనే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని వివరించారు. అనంతరం బాలికలందరూ కలెక్టరేట్ లో వివిధ శాఖలకు సందర్శించి జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ మాక్ పార్లమెంట్‌లో జిల్లాలోని 23 మండలాల నుండి 15 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల 212 మంది కిశోర బాలికలు సభ్యులుగా పాల్గొన్నారు. జక్కులి రూప స్నేహ చంద్ర స్పీకర్‌గా వ్యవహరించిన ఈ సభలో బాలికలు ప్రజాస్వామ్య వ్యవస్థ, నాయకత్వ లక్షణాలు, సమాజంలోని పలు కీలక సమస్యలపై చర్చించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మే 25 నుండి ప్రారంభమైన వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ పిడి ఆర్.సన్యాసయ్య, డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, డిఈఓ అశోక్, డిడిటిఓ శంకర్, అడిషనల్ డీఆర్‌డీఓ ఎ.సురేష్, డీపీఎం, ఏపీఎంలు, సీసీలు, సఖి, భరోసా కేంద్రం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి పెద్దపీట

## నల్గొండ మార్కెట్ కమిటీ అభివృద్ధికి సహకారం అందిస్తాం

## నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

## కనగల్ సబ్ మార్కెట్ యార్డులో రూ. 1.25 కోట్లతో అభివృద్ధి పనులు

## మార్కెట్ కమిటీ నిధుల ద్వారా గ్రామీణ ప్రాంతాలకు లింకు రోడ్లు

## మంత్రి కోమటిరెడ్డి సహకారంతో పలు అభివృద్ధి పనులు

## మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్

**నల్లగొండ కనగల్ మే 30, (ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నల్గొండ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం సాధారణ సమావేశం శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మేయర్ పాల్గొని మాట్లాడుతూ.. రైతులు పండించిన ధాన్యాన్ని ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేసే రైతులకు ఇబ్బందులు లేకుండా మార్కెట్ కమిటీలు ఎంతో కృషి చేశాయని అన్నారు. రైతుల సమస్యలపై మార్కెట్ కమిటీ పాలకవర్గాలు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. నల్గొండ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం అందిస్తామని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్ మాట్లాడుతూ.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో నల్గొండ మార్కెట్ కమిటీని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఖరీఫ్, రబీ సీజన్లో రైతులు పండించిన పంటలను కొనుగోలు చేస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా పనిచేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోళ్లు పూర్తికా వచ్చాయని పేర్కొన్నారు. నల్లగొండ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని కనగల్ సబ్ మార్కెట్ యార్డులో రూ. 1.25 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ నిధుల ద్వారా గ్రామీణ, మండల ప్రాంతాలకు లింకు రోడ్డు వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశంలో తీర్మానాలు చేసి ప్రతిపాదనలు పంపించడం జరిగిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మార్కెట్ కమిటీ నిధుల ద్వారా చేపట్టే అభివృద్ధి పనులను నిలిపివేసిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కెట్ కమిటీ నిధులతో పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. తొలిసారిగా మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశానికి మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి హాజరు కావడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జాలకంటి వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనాథ రాజు, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వాడల జానయ్య, గంటకంపు సైదులు, ఆంజనేయులు, సుంకిరెడ్డి సైదిరెడ్డి, చిట్టిపోలు నాగయ్య, కుక్కడపు శ్రీను, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.



# ధాన్యం నిల్వల కోసం గోదాముల పరిశీలన

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేస్తాం

## యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకారెడ్డి

సంస్థాన్ నారాయణపురం,

మే 30, (ప్రజాజ్యోతి) : వరి ధాన్యాన్ని నిల్వ చేయడానికి గోదాములను పరిశీలిస్తున్నామని యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ వెంక రెడ్డి తెలిపారు. శనివారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని బయో డీజిల్ కంపెనీ, మరో రెండు కంపెనీలోని గోదాములను వరి ధాన్యం నిల్వల కోసం పరిశీలించారు. రైస్ మిల్లుల వద్ద గోదాములు నిండిపోవడంతో ఎక్కడికక్కడ ధాన్యాన్ని నిల్వ చేయడానికి గోదాములను



పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పది రోజులలో ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేస్తామని ప్రకటిస్తుండడం, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హమాలీల ఖర్చులను సొంతంగా భరిస్తానని ప్రకటించడంతో అధికారులు రంగంలోకి దిగారు. ఇటీవల చౌటుప్పల్ మండలంలో స్వయంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రైవేటు గోదాములను పరిశీలించారు. అయినా ఆ గోదాములు సరిపోని పరిస్థితి ఏర్పడడంతో సంస్థాన్ నారాయణపురం మండలంలోని కల్లాలలో ఉన్న ధాన్యాన్ని ఇక్కడే నిల్వ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ వెంకారెడ్డి వివరించారు. కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, సంస్థాన్ నారాయణపురం తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ జుబేర్, గ్రామ రెవెన్యూ అధికారి వెంకన్న, బయో డీజిల్ కంపెనీ జిఎం శ్రీనివాసరావు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండేటి నరసింహ, నాయకులు రాచకొండ రమేష్, కురుమిద్ద గోపాల్, బద్దుల యాదగిరి, చింతల సత్యనారాయణ, మెట్టు గిరి, బోయిన శ్రీను, దశరథ తదితరులు పాల్గొన్నారు.

# చింతలపాలెం పంచాయతీలో... డీఎల్‌పీఓ విచారణ

చింతలపాలెం, మే 30 (ప్రజా జ్యోతి): చింతలపాలెం గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం జరిగిందంటూ గ్రామానికి చెందిన కొంతమంది యువకులు ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు మేరకు డీఎల్‌పీఓ పార్థసారథి శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. విచారణ సందర్భంగా గ్రామస్తుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో విచారణను మరింత లోతుగా చేపట్టేందుకు గత రెండేళ్లకు సంబంధించిన గ్రామపంచాయతీ రికార్డులన్నింటినీ డీఎల్‌పీఓ సీజ్ చేసి తన వెంట తీసుకెళ్లారు. అనంతరం కోదాడలోని తన కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన వారి నుంచి తప్పుడు రసీదులు, బిల్లులకు సంబంధించిన ప్రతులను స్వీకరించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ వద్ద ఉన్న ఆధారాలను అధికారులకు అందజేసి పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించి నిజానిజాలు వెలికితీయాలని కోరారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై సమగ్ర విచారణ చేపట్టి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు సమాచారం. గ్రామపంచాయతీలో తప్పుడు రసీదుల వ్యవహారంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కొంత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

# విజయీభవ ట్రస్టు విద్యార్థులలో చెరగని ముద్ర

## విజయీభవ ట్రస్ట్ సేవలు అభినందనీయం

## ప్రభుత్వ పాఠశాలల ప్రతిభావంతులకు

## అవార్డుల ప్రదానం

## ప్రముఖ సినీ నటుడు, మిమిక్రీ ఆర్టిస్ట్ (ఫన్‌స్టార్) శివారెడ్డి





కోదాడ టౌన్,మే 30 (ప్రజా జ్యోతి):



ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయమని ప్రముఖ సినీ నటుడు, మిమిక్రీ ఆర్టిస్ట్ (ఫన్‌స్టార్) శివారెడ్డి కొనియాడారు. శనివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో విజయీభవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయీభవ ప్రతిభ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కోదాడ పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 250 మంది ఉత్తమ విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా అవార్డులను అందజేశారు. ? చారు గుండ్ల ప్రవీణ రాజశేఖర్ సభా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శివారెడ్డి మాట్లాడుతూ విజయీభవ ట్రస్ట్ ద్వారా అందుతున్న విద్యా సేవలు అద్వితీయమని, ఇవి విద్యార్థుల హృదయాల్లో చెరగని ముద్ర వేస్తాయని పేర్కొన్నారు. పేద విద్యార్థులలో ఆత్మవిశ్వాసం, మానసిక వికాసం పెంచేందుకు వ్యక్తిత్వ వికాస పాఠాలు బోధించడంతో పాటు, ఫలితాలు వచ్చాక ఇలా ప్రతిభ అవార్డులతో సత్కరించడం సమాజానికి ఆదర్శనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విజయీభవ ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు నీలా సత్యనారాయణ, గౌరవ సలహాదారు పైడిమర్రి సత్య బాబు, అవొపా జిల్లా అధ్యక్షులు ఇమ్మడి రమేష్, ఆర్యవైశ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు గరిణే ఉమామహేశ్వరి శ్రీధర్,విజయీభవ ట్రస్ట్ సలహాదారులు పందిరి సత్యనారాయణ, యాదా శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి వంగవీటి లోకేష్ , కోశాధికారి ఇరుకుల్ల చెన్నకేశవరావు, సభ్యులు వెంపటి వెంకటరమణ, పట్టి నరేందర్, చీదేళ్ల హనుమంతరావు, దేవరశెట్టి శంకర్, మహిళా సభ్యులు ఓరుగంటి రమాదేవి,చిట్టిప్రోలు పద్మావతి,వంకాయల స్వాతి,కొండూరు మాధవి,వంగవీటి సత్య తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 3న జరిగే టి యూ డబ్ల్యు జె జిల్లా మహాసభ ను జయప్రదం చేయాలి - జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

మిర్యాలగూడ,మే 30, (ప్రజాజ్యోతి):

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే)ఐజేయు అనుబంధ సంఘం జూన్ 3న నకిరేకల్లో జరుప తలపెట్టిన నల్గొండ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమెల నాగయ్య లు కోరారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి అతిథిగృహంలో టీయూడబ్ల్యూజే సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లా మహాసభకు నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, టి యూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామ నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీ. ప్రభాకర్ రెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. మహాసభకు జిల్లా లోని అన్ని మండలాల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టు లు తరలివచ్చి సభను జయప్రదం చేయాలని వారు కోరారు.జిల్లాలోని ప్రతి జర్నలిస్టు హక్కుల కోసం టీయూడబ్ల్యూజే కృషి చేస్తుందని తెలిపారు.జర్నలిస్టులకు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులను అందిస్తామని ఇందుకోసం టీయూడబ్ల్యూజే యూనియన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా మాజీ కార్యదర్శి ఎండి. అస్లాం, సీనియర్ నాయకులు పుప్పాల యాదగిరి, రంగా శ్రీనివాస్, నాగ చారి, బాలాజీ రావు, శ్రీనివాస్ బండ వేణుగోపాల్ రెడ్డి రామకృష్ణ, అశోక్, వెంకన్న, రాచకొండ రమేష్, సునీల్ తదితరులు ఉన్నారు.



# అర్హులైన పేదలకు వెంటనే ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

**ఆలేరు, మే 30 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) డిమాండ్ చేసింది. పేదలు ఎన్నో సంవత్సరాలుగా ఇంటి స్థలాల కోసం ఉద్యమాలు, భూపోరాటాలు నిర్వహిస్తున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ, కొలనుపాకలో ఇంటి స్థలాల కోసం ఎదురుచూస్తున్న పేదల పరిస్థితిని జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ తదితర అధికారులు పరిగణనలోకి తీసుకుని వెంటనే ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరారు. పేదల సమస్యల పరిష్కారానికి సీపీఐ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అర్హులైన పేదలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న నేపథ్యంలో ఇప్పటికైనా పేదలకు ఇంటి పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు



మంజూరు చేసి వారి గృహ కలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి పొన్నబోయిన రవి, తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు పోతు ప్రవీణ్, సీపీఐ నాయకులు యాట ఉపేందర్, కందుల మధు, మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, నాయకులు శంకర్, చందు, సంపత్, భవాని, యాదమ్మ, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మూడు రాష్ట్రాలకు చెందిన 50 మంది విద్యార్థులు...20 రోజులు

## రాచకొండ గుట్టల్లో కిషోర బాలబాలికల వేసవి శిబిరం

## బ్రీత్ మౌంటెన్ రీ ట్రీట్సెంటర్ లో విద్యార్థులకు ఆశ్రయం

## నిత్యం యోగా ధ్యానం ట్రిక్కింగ్ సాహస క్రీడలు అడవిలో నడక

## చివరి రోజు తల్లిదండ్రులు గురువులకు బాల బాలికల పాదపూజ



**సంస్థాన్ నారాయణపురం,**

మే 30, (ప్రజాజ్యోతి) : అక్కడ 20 రోజుల పాటు మూడు రాష్ట్రాలకు చెందిన 50 మంది కిషోర్ బాలబాలికలకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించారు. నిత్యం యోగా, ధ్యానం, ఈత కొట్టడం, గుట్టలపైకి ఎక్కడం, అడవి మార్గంలో నడవడం, సాహస క్రీడలు, విలువిద్య వంటివి నేర్చుకోవడం విద్యార్థులలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. గిరిజనులతో కలిసి ఉండటం, రాచకొండ కు ఉన్న తన చరిత్రను తెలుసుకోవడం, నాటి రాజులు నిర్మించిన కట్టడాలను పరిశీలించడం గొప్ప అనుభూతిని మిగిల్చింది. ఇది యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గుట్టలలో నెలకొన్న బ్రీత్ మౌంటెన్ రీ ట్రీట్సెంటర్ (అరబిందో ఆశ్రమం) ఆధ్వర్యంలో




జరిగింది. ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 50 మంది కిషోర్ బాల బాలికలు ఇక్కడే 20 రోజులపాటు ఉండి ఈ సాహస క్రీడలలో పాల్గొని వేసవి శిబిరాన్ని ఆనంద మయం చేసుకున్నారు. జీవితంలో మరుపు లేని రోజులను గడిపారు. చివరి రోజు బాల బాలికలు తల్లిదండ్రులు, గురువులకు పూలదండలు వేసి పాద పూజలు నిర్వహించారు. తల్లిదండ్రులకు గురువులకు పండ్లను తినిపించారు. తెలియని పొరపాట్లు ఏమైనా జరిగితే క్షమించాలని కోరారు. జీవితాంతం తల్లిదండ్రులకు తోడునీడగా ఉంటామని అభిమానంతో ప్రతిజ్ఞ చేశారు. దీనికి గురువులు తల్లిదండ్రులు బాల బాలికలపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సమయంలో తల్లిదండ్రులు పిల్లలు అనిర్వచనీయమైన అనుభూతికి లోనయ్యారు. సిద్ధి సమాధి యోగ గురువు ఆచార్య రవీందర్ బాపూజీ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో రమేష్ గురూజీ, వెంకటేశ్వర బాపూజీ, శివకుమారి, వనజ, లక్ష్మి అమ్మలు, ఆశ్రమం మేనేజర్ సలాం ఆజాద్ పాదపూజ ఉత్సవాలను పర్యవేక్షించారు. రాచకొండ గుట్టలలో గడిపిన ఈ శిబిరంలోని అనుభవాలు తమ పిల్లలకు, తల్లిదండ్రులుగా మాకు జీవితంలో ఎప్పటికీ మరుపురాని అనుభూతిని మిగిల్చాయని తెలిపారు.



# రోలెక్స్‌తో డ్రగ్స్‌పై ఉక్కుపాదం

## యువత భవిష్యతే లక్ష్యం..డ్రగ్స్‌పై పోలీసుల చర్యలు

## ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్

**గరిడేపల్లి,మే 30(ప్రజా జ్యోతి):**

మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా గరిడేపల్లి మండల కేంద్రంలో శనివారం నార్కోటిక్ డాగ్ "రోలెక్స్"తో విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్



సిబ్బంది హోటళ్లు,టీ, దుకాణాలు మెడికల్ షాపులు, పాఠశాలలు,పాన్ షాపులు తదితర ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గంజాయి వంటి మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని,వాటి నిర్మూలనకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు. మాదకద్రవ్యాల విక్రయాలు,రవాణాపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజల సహకారంతో గంజాయి రహిత సమాజ నిర్మాణమే లక్ష్యమని పేర్కొన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్య,ఉపాధి,ఉజ్వల భవిష్యత్తుపై దృష్టి సారించాలని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ సూచించారు. డ్రగ్స్ వినియోగం ఆరోగ్యంతో పాటు కుటుంబాలు,సమాజంపై కూడా తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో డాగ్ స్క్వాడ్,స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం

## అందజేసిన సామాజిక కార్యకర్త గార్లపాటి మహేష్ రెడ్డి.

**నడిగూడెం, మే 30, ప్రజా జ్యోతి:**

రెక్కాడితేనే ఆ కుటుంబం పూట గడవని పరిస్థితి లో ఉన్న ఆ కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగాలేక అనారోగ్యం పాలైన ఆ యువకుడికి తానున్నానంటూ భరోసా కల్పిస్తూ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన మానవత్వం చాటుకున్న గార్లపాటి మహేష్ రెడ్డి మండల పరిధిలోని కరివిరాల గ్రామానికి చెందిన పాతకోట్ల హరీష్ అనారోగ్య పాలై హాస్పిటల్ నుండి ఇంటికి రాగానే ఆ యువకుడి కుటుంబానికి మహేష్ రెడ్డి శనివారం నగదును అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన మహేష్ రెడ్డికి హరీష్ తోపాటు హరీష్ తల్లిదండ్రులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్, శశిధర్, శ్రీధర్ పాల్గొన్నారు..



# డెక్కన్ సిమెంట్ సహకారంతో చెరువు పూడికతీత



**పాలకవీడు, మేం30(ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం యాజమాన్య అధ్వర్యం లో భూగర్భ జలాల పరిరక్షణకై పాలకవీడు మండలం లోని జాన్పహాడ్ గ్రామం లో ఉన్న కొత్త కుంట చెరువు పూడికతీత కార్యక్రమం ను శనివారం నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాలావత్ కవిత కిరణ్ తమ గ్రామ రైతులందరితో కలిసి వచ్చి తమ ట్రాక్టర్లతో పూడిక తీసిన సారవంతమైన మట్టిని తమ పంట పొలాలకు తరలించుకోవటమే కాకుండా పంట పొలాలకు వెళ్ళే దారులలో ఉన్న గుంతలను కొంత మేర పూడ్చుకున్నారు. డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ వారి ఇట్టి బృహత్ కార్యక్రమానికి, సంకల్పానికి గ్రామ రైతులందరూ హర్షం వ్యక్తం చేసి ధన్య వాదాలు తెలిపారు.

# పంట వ్యర్థాల దహనంతో భూసారం తగ్గుతుంది

**చింతలపాలెం, మే 30 (ప్రజా జ్యోతి):**

పంట వ్యర్థాల దహనంతో భూసారం తగ్గి పంట దిగుబడి తగ్గుతుందని మాజీ వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాసరావు అన్నారు. మండలం లోని గుడి మల్కాపురం గ్రామంలో పంట వ్యర్థాలను కాల్చకుండా ఉండేందుకు శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ మేడిశెట్టి నర్సింహారావు అధ్యక్షత వహించారు. మాజీ వైస్ ఎంపీపీ పోలీనేడి శ్రీనివాసరావు మాట్లాడుతూ పంట కోతల అనంతరం పొలాల్లో మిగిలిన వ్యర్థాలను నిప్పంటించకుండా డీకంపోజర్ ద్వారా కుళ్లబెట్టి సేంద్రీయ ఎరువుగా వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. పంట వ్యర్థాలను కాల్చడం వల్ల



భూసారం తగ్గిపోవడంతో పాటు పంటలకు ఉపయోగపడే సూక్ష్మజీవులు, పోషకాలు నశిస్తాయని తెలిపారు. దీంతో భూమి సారవంతత తగ్గి భవిష్యత్తులో పంట దిగుబడులపై ప్రభావం పడుతుందన్నారు. పంట వ్యర్థాల దహనం వల్ల వాయు, భూ కాలుష్యం పెరిగి పర్యావరణానికి హాని కలుగుతుందని, పొలాల్లో ఉన్న మోటార్లు, పైపులు, విద్యుత్ తీగలు కూడా దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రైతులందరూ పంట అవశేషాలను డీకంపోజర్ ద్వారా ఎరువుగా మార్చుకుని భూమి సారాన్ని పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిత కుమారి, గ్రామ పెద్దలు, ఏఎన్ఎంలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నీటిని బ్రతుకనిద్దాం... భావితరాలకు బ్రతుకునిద్దాం

## జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై. శేఖర్ రెడ్డి

**నాంపల్లి, మే ,30(ప్రజా జ్యోతి):**

నీటిని బ్రతుకనిద్దాం... భావితరాలకు బ్రతుకునిద్దాం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణకు నడుం బిగించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై. శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నాడు నాంపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జలసంజయ్- జన్ భాగీదారి' కళాజాత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వర్షపు నీటిని వృథా చేయకుండా భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టే వివిధ నీటి సంరక్షణ పనులను రైతులు, కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**ముఖ్య సూచనలు**

ఇంటింటా ఇంకుడు గుంతలు: ప్రతి ఇంటి పరిధిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతను నిర్మించుకోవాలి. ఇంటి పైకప్పుపై పడే వర్షపు నీటిని భద్రపరుచుకోవాలి.

**బోర్వెల్ రీఛార్జ్**

రైతులు తమ పొలాల్లో ఉన్న బోర్ల వద్ద 'బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్'లను నిర్మించుకోవాలి.భూసార, నీటి సంరక్షణ: వ్యవసాయ భూముల్లో వాలుకు అడ్డంగా మట్టి కట్టలు వేసుకోవాలి. అలాగే రైతు పొలాల్లో పంట కుంటలు నిర్మించుకోవాలి.

**చెరువుల పూడికతీత**

ఉపాధి హామీ కింద చెరువుల్లో పూడికతీత పనులు జరుగుతున్నాయి. ఈ పూడిక మట్టిని రైతులు తమ పొలాలకు తరలించుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు. గుట్టల చుట్టూ కందకాలు తవ్వి నీటిని నిల్వ చేయాలి.

**ఉపాధి హామీతో పండ్లతోటల పెంపకం**

చిన్న, సన్నకారు రైతులు పండ్లతోటల పెంపకం చేపట్టాలి. మొక్కలు నాటడానికి గుంతలు తీయడం, మొక్కల కొనుగోలుతో పాటు.. వాటి నిర్వహణ కోసం మూడు సంవత్సరాల వరకు ప్రతి నెల ఉపాధి హామీ నిధుల ద్వారా డబ్బులు చెల్లించడం జరుగుతుంది.మహిళా సాధికారత:

మహిళలు తప్పకుండా పొదుపు అలవాటు చేసుకోవాలి. గ్రామంలో మంజూరైన మహిళా సమాఖ్య (సంఘం) కార్యాలయాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి.ఈ కార్యక్రమంలో కళాకారులు నీటి సంరక్షణ, ఉపాధి హామీ పథకంపై ఆటపాటలతో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎంపీడీవో రామకృష్ణ శర్మ, స్థానిక సర్పంచ్ నక్క చంద్రశేఖర్, ఏపీవో గుంటుక వెంకటేశం, ఈసీ లింగయ్య, కళాజాత బృందం లీడర్ వేముల పుష్ప, పంచాయతీ కార్యదర్శి శ్రీను, టెక్నికల్ అసిస్టెంట్లు భాస్కర్, గోపాల్, నాగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రాజకుమార్, ఉపాధి హామీ కూలీలు,



మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరి కొయ్యలు కాలపెడితే కఠిన చర్యలు తప్పవు: పంచాయతీ కార్యదర్శి గడ్డమీద శ్రీనాథ్

**నూతనకల్ ..మే 30 (ప్రజాజ్యోతి):**

పంట వ్యర్థాలు వరి కొయ్యలను కాల్చి భూమిలోని సారాన్ని తగ్గించవద్దని పంచాయితీ కార్యదర్శులు గడ్డమీద శ్రీనాథ్, సత్యవతి లు అన్నారు. శనివారం మండల పరిధిలోని బక్క హేమ్లా తండా,ఎర్రపహాడ్ గ్రామపంచాయతీలలోని రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట వ్యర్థాలను,వరి కోయ్యలను తగలబెట్టకుండా భూమిలోనే కలియ దున్నినట్లయితే భూమి సారం పెరుగుతుందని పంట దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. అలా కాకుండా వరి కొయ్యలను కాల్చినట్లయితే అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని,పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, రహదారులపై వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడతాయని,రోడ్డుకు ఇరువైపుల గల చెట్లు ఇతర విలువైన వస్తువులు పరికరాలు తగలబడే అవకాశం ఉందని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతులు ఎట్టి పరిస్థితుల్లో వరి కొయ్యలను తగలబెట్టవద్దని సూచించారు.ఎవరైనా నిర్లక్ష్యం చేసి వరి కొయ్యలు తగలబెట్టినట్లయితే ప్రమాదాలు సంభవించినట్లయితే అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు పై అధికారుల ఆదేశాల మేరకు 5000 నుండి 25000 వరకు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గాడుదుల లింగరాజు యాదవ్, గుగులోతు కృష్ణ నాయక్,ఉప సర్పంచ్ మంగళపల్లి నారాయణ,పాలకమండలి సభ్యులు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేస్తాం

## – ?రైతులు ఆందోళన చెందవద్దు.. ప్రతి గింజనూ కొనుగోలు చేస్తాం

## అదనపు లారీలు, అమాలీల సంఖ్య పెంపునకు చర్యలు

## ఐకేపీ కేంద్రాలను సందర్శించిన ఏఎంసీ వైస్‌చైర్మన్ ఇంద్రసేనారెడ్డి





చౌటుప్పల్, మే 30 ( ప్రజా జ్యోతి ) ఐకేపీ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఇంద్రసేనారెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండలంలోని జైకేసారం, పంతంగి, అంకిరెడ్డిగూడెం, గుండ్లబావి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించారు.?ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియను పరిశీలించి, అక్కడి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పెరగకుండా తక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకోసం అమాలీల సంఖ్యను పెంచడంతో పాటు, ధాన్యం రవాణాకు అదనపు లారీలను అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు.?రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేస్తుందని, అన్నదాతలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించేలా అధికారులను సమన్వయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# మాక్ పార్లమెంట్‌తో బాలికల్లో ప్రజాస్వామ్య చైతన్యం

## హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవాలి : అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**భువనగిరి, మే 30(ప్రజాజ్యోతి న్యూస్):**

విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించి, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేయడమే మాక్ పార్లమెంట్ నిర్వహణ ప్రధాన ఉద్దేశమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 99 రోజుల ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్), గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్నేహ సంఘాల సభ్యుల కోసం మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికల హక్కులు, భద్రత, విద్య, ఆరోగ్యం, పరిశుభ్రతతో పాటు సామాజిక సమస్యలపై అవగాహన కల్పించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి ఎంపికైన బాలికలు సభాపతి, మంత్రులు, ప్రతిపక్ష సభ్యులు, ప్రజాప్రతినిధుల పాత్రలను పోషిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా అనుభవించారు. సభా నిర్వహణ, చర్చలు, ప్రశ్నోత్తరాల ద్వారా తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తం చేశారు. మాక్ పార్లమెంట్‌లో



బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాలికల భద్రత, విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సేవలు, పోషకాహారం, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ బాలికలు తమ హక్కులు, బాధ్యతలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో యుక్తవయసు బాలికల కోసం స్నేహ సంఘాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొంటూ, బాల్య వివాహాల నివారణ కోసం 1098 చైల్డ్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ స్నేహ సంఘాలు బాలికల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. విద్య, ఆరోగ్యం, భద్రతతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.

అనంతరం మాక్ పార్లమెంట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ అధికారి నర్సింహారావు, అదనపు డీఆర్‌డీఓ సురేష్, డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# మానవత్వం చాటుకున్న సర్పంచ్

**నూతనకల్ ...మే 30 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని మాచినపల్లి గ్రామానికి గత 50 సంవత్సరాల క్రితం ఆంధ్ర నుండి తమ గ్రామానికి వలస వచ్చి ఇక్కడే స్థిర పడిపోయిన మబ్బు సుబ్బారెడ్డి కుటుంబం చాలా పేదరికంతో దీనస్థితిలో జీవనం కొనసాగిస్తున్నారు. కాగా సుబ్బారెడ్డి సతీమణి మబ్బు లక్ష్మి అనారోగ్యంతో శనివారం మృతి చెందింది. దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ గుగులోతు కోటేష్,గ్రామ ప్రజలు గ్రహించి ఆ కుటుంబానికి అండగా నిలిచి మబ్బు లక్ష్మి అంతిమయాత్రలో పాల్గొని తమ చేతుల మీదుగా సొంత ఖర్చులతో దహన సంస్కారాలు నిర్వహించారు. వలస వచ్చిన ఆ కుటుంబానికి సర్పంచ్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పెద్ద దిక్కుగా నిలబడి మానవత్వం చాటుకొని తమ గ్రామాన్ని ఆదర్శంగా నిలబెట్టారు. ఇలాంటి కార్యక్రమానికి సహకరించిన గ్రామ ప్రజలందరికీ సర్పంచ్ కోటేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా జినుకల ప్రభాకర్

**మోత్కూరు, మే 30 (ప్రజా జ్యోతి):**

మోత్కూర్ మండలం దాచారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా ఐదవ సారి ఏకగ్రీవంగా జినుకల ప్రభాకర్ ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి కోపరేటివ్ ఇన్స్పెక్టర్ తరుణ్ శనివారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా సాధుల అంజయ్య, కార్యదర్శిగా జినుకల కిష్టయ్య, డైరెక్టర్లుగా సాదుల రాములు, జినుకల భిక్షం, జినుకల సత్తయ్య, ఇట్టబోయిన రామ్మూర్తి, గన్నెబోయిన రాజశేఖర్, మాటూరి నర్సయ్యలను ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికైన జినుకల ప్రభాకర్ గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లా రాష్ట్ర డైరెక్టర్ గా పనిచేస్తూ సంఘ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించి 5వ సారి తిరిగి ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఆయనకే పట్టం కట్టారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన అధ్యక్షులు జిను కల ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఐదుసార్లు ఏకగ్రీవంగా తనను ఎన్నుకున్నందుకు సంఘము బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని, ఎల్లవేళలా సంఘం అభివృద్ధి దిశాగా చేస్తు అందరికీ సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు జినుకల ప్రభాకర్ ను సభ్యులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.



# బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమితులైన ఏనుగు జితేందర్ రెడ్డి కి సన్మానం



**మోత్కూరు, మే 30 (ప్రజా జ్యోతి):**

మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన ఏనుగు జితేందర్ రెడ్డి బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమితులైన సందర్భంగా శనివారం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో జిల్లా నాయకులు గౌరూ శ్రీనివాస్ , పోచం సోమయ్య, మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, కిసాన్ మోర్చా మోత్కూర్ మండల అధ్యక్షులు భీమిడి తిరుమలరెడ్డి, పనకబండ ఉప సర్పంచ్ రాధారపు మల్లేష్, మండల ఉపాధ్యక్షులు గుంటీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# క్లబ్ గల్లీలో మురికి నీళ్ల సమస్యను పరిష్కారం చేయాలనీ బి ఆర్ ఎస్ డిమాండ్

**భువనగిరి, మే 30 (ప్రజాజ్యోతి)**

భువనగిరి,పట్టణం లోని కోర్టు వెనక క్లబ్ గల్లీ లో రోడ్డు సమస్య ను,పరిష్కారం చేయాలనీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు.ఈ సందర్బంగా పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ మరియు 30,వ వార్డు కౌన్సిలర్,ఖాజా అజీమోద్దిన్ మాట్లాడుతూ గత ఏండ్ల నుండి,క్లబ్ గల్లీ లో రోడ్డు సరిగ్గా లేదని వర్షం వస్తే మ్యాన్ హోల్ ల నుండి మురికి నీరు,మొత్తం బయటకు వచ్చి ప్రజలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.అదే విధంగా ఇక్కడ 30,మరియు31,32,మరియు ఇతర వార్డుల ప్రజలు ఇదే రోడ్డు నుండి వెళ్ళాలి.ఇక్కడ పాఠశాల లు కళాశాల లు ఉన్నాయి విద్యార్థులు కానీ సామాన్య ప్రజలు కానీ వెళ్లాలంటే చాలా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.కావున మున్సి పాలిటీ కమిషనర్ వెంటనే స్పందించి ఇట్టి రోడ్డు సమస్యకు,శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేసారు. లేనిపక్షం లో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ప్రభు త్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో నాయకులు ఎండీ నయీమ్,ఎండీ నాజిమ్ మోత్కూపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు బాధ్యతగా పని చేయాలి

## గోల్డెన్ అవర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి

## స్కూల్ బస్సులకు ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించాలి

## మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 30(ప్రజాజ్యోతి):రోడ్డు ప్రమాదాల నుండి ప్రజల ప్రాణాలను కాపాడటానికి ప్రతి ఒక్కరూ తమ వంతు



కృషి చేయాలని,దీనిలో అన్ని శాఖల అధికారులు బాధ్యత తీసుకుని రోడ్డు భద్రత చర్యల్లో భాగస్వామ్యం అవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు సూచించారు.శనివారం కలెక్టరేట్ లో జిల్లాలోని ఆర్డీవోలు,తహశీల ద్దార్లు,ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లు,నేషనల్ హైవే అధికారులు,ఆర్ అండ్ బి,రైల్వే అధికారులు,ఇరి గేషన్,ఆర్టీవో,ఎడ్యుకేషన్,డిఎంహెచ్ఓ,పోలీస్ అధికారులు,జిల్లా అధికారులతో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం సంబంధించి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా ఎస్పీ కె నరసింహతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగి ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా ప్రజలకు అవగాహన కల్పించడానికి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఇందుకోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలలో జిల్లా యంత్రాంగం బాధ్యతగా తీసుకొని ప్రజలను,విద్యార్థులను,యువత



ను చైతన్యవంతం చేయాలని సూచించారు.రహదారుల పైన లోపాలను గుర్తించి సవరించాలని జాతీయ రహదారుల సంస్థ అధికారులను ఆదేశించారు.గ్రామస్థాయిలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేసి రోడ్డు భద్రత అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.పాఠశాల,కళాశాల విద్యార్థులను భాగస్వామ్యం చేసి రోడ్డు భద్రత,రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ గ్రామాలలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలని,గ్రామ శివార్లలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.స్కూల్ జోన్ లలో రూల్స్ పాటించాలని,స్కూల్ బస్సులో ఫిట్నెస్ గా ఉండాలని ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయటం జరుగుతుందని అన్నారు.ప్రతి ఒక్కరూ హెల్మెట్,సీట్ బెల్ట్ పెట్టుకోవాలని,అన్ని కార్యాలయాల వద్ద నో హెల్మెట్ నో ఎంట్రీ అని బోర్డ్ పెట్టాలని సూచించారు.గోల్డెన్ హావర్ గురించి అవగాహన కల్పించి రోడ్డు ప్రమాద ఘటనల్లో క్షతగాత్రులకు సహాయ సహకారాలు అందించి ప్రాణాలు కాపాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్,డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ,డీఈవో అశోక్,ఆర్టిఓ జయప్రకాశ్ రెడ్డి,డిపిఓ యాదగిరి,డ్రగ్ ఇన్స్పెక్టర్ సురేందర్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గ్యాస్ సిలిండర్లపై ఉక్కుపాదం

**ఆకస్మిక దాడుల్లో 14 డొమెస్టిక్, 3 కమర్షియల్ సిలిండర్లు స్వాధీనం**

**భూదాన్ పోచంపల్లి, మే 30 (ప్రజాజ్యోతి):**

పురపాలక కేంద్రంలోని చిన్న బజారులో సివిల్ సప్లై శాఖ అధికారులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో అక్రమంగా నిల్వ ఉంచిన గ్యాస్ సిలిండర్లు పట్టుబడ్డాయి. సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ అజయ్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన దాడుల్లో 14 డొమెస్టిక్ సిలిండర్లు, 3 కమర్షియల్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. అధికారులు అక్రమంగా నిల్వ చేసిన సిలిండర్లను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేశారు.



గృహ వినియోగానికి కేటాయించిన డొమెస్టిక్ సిలిండర్లను అక్రమంగా విక్రయించడం లేదా నిల్వ ఉంచడం చట్టవిరుద్ధమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ అజయ్ బాబు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీస్ కానిస్టేబుళ్లు నర్ర ప్రభాకర్, కొండల యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**భూదాన్ పోచంపల్లి, మే 30 (ప్రజాజ్యోతి)**

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మండలంలోని శివారెడ్డిగూడెంకు చెందిన మొద్దు సంపత్ రెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.60,000 విలువైన చెక్కును కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అవసరంలో ఉన్న ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చుక్క శంకర్, రావుల లింగస్వామి, యువ నాయకుడు వంశీ తదితరులు పాల్గొన్నారు.



# వరి కొయ్యలను కాల్చొద్దు

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 30(ప్రజాజ్యోతి):రైతులు వరి పంట కోసిన తర్వాత పొలంపై ఉన్న వరి కొయ్యలను కాల్చడం వల్ల అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని,అందువల్ల ఎవరు వరి కొయ్యలను తగలబెట్టవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విజ్ఞప్తి చేశారు.శనివారం సూర్యాపేట మండలం కాసారాబాద్ గ్రామంలో వరి కొయ్యలను తగలబెట్టవద్దని ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.నరసింహాతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరికోయ్యలు తగలబెడితే భూమి సారవంతం కోల్పోతుందని, అనంతరం దుక్కి దున్నినప్పటికీ గుల్లగా మారదని, దీనివల్ల పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు.సాంద్రత పెంచుకునేందుకు అధిక ఎరువులు వాడాల్సి వస్తుందని,ఆ భారం కూడా రైతుల పైన పడుతుందని తెలిపారు.వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు, రహదారులపై వెళ్లే వాహనదారులకు కూడా ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు.వరి కొయ్యల వల్ల పక్కన ఉన్న చెట్లు, ఇతర విలువైన వస్తువులు పరికరాలు తగలబడే అవకాశం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతులు ఎట్టి పరిస్థితులలో వరి కోయ్యలను తగలబెట్ట వద్దన్నారు. రైతులు వరికొయ్యలను తగలబెట్టకుండా ఉండేందుకుగాను వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ వరి కొయ్యలను పొలం పైన తగలబెట్టడం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమే కాకుండా, భూములు సారవంతం కోల్పోతాయని, అందువల్ల ఎవరు తగలబెట్టవద్దని అన్నారు.ఎవరైనా ఇలా వరి కొయ్యలు తగలబెట్టడం వల్ల ప్రమాదాల సంభవిస్తే అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,డీఎస్పీ ప్రసన్న కుమార్,తహసీల్దార్ కృష్ణయ్య,ఎంపిడిఓ బాలకృష్ణ,ఎడిఎ జ్ఞానేశ్వరి,ఎఓ కృష్ణ సందీప్,గ్రామ సర్పంచ్ గోపాల్ రెడ్డి,అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలను కాల్చొద్దు భూసారాన్ని తగ్గించొద్దు

## పంట వ్యర్థాలను కాల్చటం వల్ల జరిగే అనర్దాల పై రైతులకు అవగాహన



**పాలక వీడు, మే 30(ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా పాలకీడు మండల కేంద్రంలో శనివారం రోజున మండల వ్యవసాయ అధికారి కళ్యాణ్ చక్రవర్తి గారి ఆధ్వర్యంలో వరి పంట వ్యర్ధాలను కాల్చడం వలన జరిగే నష్టాలు కాల్చకపోవడం వలన కలిగే ప్రయోజనం గురించి రైతులకు అవగాహన కల్పించడం కోసం తనతో పాటుగా ఎంపీడీవో లక్ష్మి, పాలకీడు సర్పంచి పల్లి సుజాత ల తో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వరి కొయ కాలును, ఇతర పంటల వ్యర్ధాలను కూడా కాల్చివేసి పెద్ద పొరపాటు చేస్తున్నారుని, మనం కూర్చున్న కొమ్మను మనమే నరుకుంటున్నట్లుగా పంటలు పండక పోవడానికి కారణం, భూమిలోని సూక్ష్మజీవులు చంపదమే అని అన్నారు.

రైతు సోదరులందరూ వరి కొయ కాలు కాల్చకుండా, పాడీ మల్చర్, రోటావాటర్ లాంటివి ట్రాక్టర్ ద్వారా నడిచే యత్రాలతో కోసిన వరి పొలంలో నడిపినప్పుడు, వరి కొయ్యకాళ్ళు చిన్నచిన్న ముక్కలుగా మారి భూమిలో కలసిపోతాయి, ఆ పొలం సూపర్ పాస్ఫేట్, పశు వుల మూత్రం లేదా వేస్ట్ డికంపోజర్ ఏదో ఒకటి మీ వీలును బట్టి చల్లి నీరు పెట్టి నేల లో కలియ దున్నితే, ఆ భూమి మంచి సేంద్రియ పదార్ధశీతో కూడిన సారవంతమైన పొలం గా తయారు అవుతుందని అన్నారు.తద్వారా

1)యూరియా వాడకము సగానికి సగం తగ్గిపోతుంది

2)భాస్వరం వాడకం పూర్తిగా తగ్గిపోతుంది

3)నేలలో కర్బన శాతం పెరగడం వల్ల అన్ని సూక్ష్మ పోషక పదార్ధాలు మొక్క కు అందుతాయి

4)పంట రోగ నిరోధక శక్తి పెంపొందించుకుని అన్నిరకాల చీడపీడలు తట్టుకొని ఆరోగ్యంగా పెరుగుతుంది.

5)తక్కువ సాగు ఖర్చుతో ఎక్కువ నాణ్యమైన దిగుబడికి పొందుతారు

రైతులందరూ మీ వ్యవసాయాన్ని పాడు కాకుండా ఉండాలంటే పై సూచనలు తప్పక పాటించాలని సూచించారు.

కార్యక్రమంలో వై శ్రీకాంత్ వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్కుమార్ పంచాయతి సెక్రటరీ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పాస్టర్ భానోత్ అనిల్ కు మాతృవియోగం

## పరామర్శించిన బిషప్ దుర్గం ప్రభాకర్,బ్రదర్ ఇరుగు సంసోను

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 30(ప్రజాజ్యోతి):సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోనీ 1వ వార్డు కు చెందిన పాస్టర్ బానోత్ అనిల్ తల్లి బానోత్ చాంది (90) ఇటీవల అనారోగ్యానికి గురై క్రీస్తూ నందు తుదిశ్వాస విడిచారు ఈరోజు వారి కుటుంబాన్ని పరామర్శించి బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందించి వారి కుటుంబం ఆదరణ కొరకు ప్రత్యేక ప్రార్థన చేసిన దైవజనులు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బానోత్ రంజా నాయక్ ,టి.ఆర్.పి నాయకులు బానోత్ చాంప్ల,రెవ.ఏర్పుల క్రిస్టోఫర్,పాస్టర్ కొమ్ము హోసన్నా,పాస్టర్ దేవత్ రమేష్,పాల్వాయి అజయ్,బానోత్ ప్రమీల అనిల్,బానోత్ దానియేలు,బానోత్ దీవెన, శ్రీధర్ నాయక్, చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.



# పోచంపల్లిలో జి.ఆర్.సీ సెంటర్ ప్రారంభం



## మహిళా సాధికారతకు మరో ముందడుగు

**భూదాన్ పోచంపల్లి, మే 30 (ప్రజాజ్యోతి):**

పోచంపల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99వ రోజు కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ప్రాధాన్యత ఇస్తూ చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా, కుటుంబాల్లో సామరస్యం, జెండర్ సమానత్వం పెంపొందించడం, మహిళల సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా జెండర్ రిసోర్స్ సెంటర్ (జి.ఆర్.సి) ను మండల మహిళా కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ జి.ఆర్.సి సెంటర్‌ను తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.



అనంతరం మహిళల అక్షరాస్యతను ప్రోత్సహించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం ఎస్సై లైలా, ఏపీఎం తౌరియా నాయక్, ఏపీఓ కృష్ణమూర్తి, సర్పంచ్‌లు ఫకీరు లతా–నర్సిరెడ్డి, సామ రవీందర్ రెడ్డి, మచ్చ శ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షురాలు పారిజాత, కోశాధికారి లాస్య, సీసీలు కే. మల్లేష్, వసంత లక్ష్మి, ఎంఎస్ఏ భార్గవి, వివిధ సంఘాల అధ్యక్షులు, వీవోఏలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యా పరిరక్షణ కమిటీ ధర్నా గోడ పత్రికలు,కరపత్రాల ఆవిష్కరణ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 30 (ప్రజాజ్యోతి):రోజు రోజుకు కుంచించుకు పోతున్న ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలని విద్యారంగ ప్రైవేటీకరణ కార్పొరేటీకరణను నియంత్రించాలని జూన్ 5వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుండి ఇందిర పార్క్ వరకు జరిగే ర్యాలీ మరియు ధర్నాను జయప్రదం చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య,టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముప్పాని కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.విద్యా పరిరక్షణ కమిటీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు షేక్ ఉమర్,ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న లతో కలిసి వారు సూర్యాపేట లో కరపత్రము మరియు గోడ పత్రికను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ పదేళ్ల కాలంలో నిర్లక్ష్యం చేయబడ్డ విద్యారంగం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో కూడా సమగ్ర విద్యాభివృద్ధి కొరకు చర్యలు చేపట్టిన దాఖలాలు కనబడడం లేదన్నారు.ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు,విశ్వవిద్యాలయాలను అభివృద్ధి చేసేందుకు అవసరమైన నిధులను కేటాయించి, ఖాళీలను భర్తీ చేసి ,మౌలిక వసతులు కల్పించాల్సింది పోయి, కొంతమంది విద్యార్థులకు మేలు చేసే విధంగా యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ ,స్కిల్ యూనివర్సిటీ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ వంటి ఆకర్షణీయమైన పేర్లతో నూతన విద్యాలయాలను స్థాపించడం సరికాదన్నారు.ఈ విధమైనటువంటి విద్యారంగ విభజన ద్వారా సమాజంలో అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు.ప్రభుత్వ విధానాలు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ప్రభుత్వ విద్యా రంగం పూర్తిగా కుంచించుకు పోయి ,ప్రైవేటు కార్పొరేట్ విద్యారంగం పెరిగే ప్రమాదం ఉందన్నారు.దీని ద్వారా బడుగు బలహీన వర్గాలకు,పేదలకు విద్య అందకుండా పోయే ప్రమాదం ఉందన్నారు.ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై జూన్ 5వ తేదీన



హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర ఉద్యమ కార్యక్రమం చేపట్టడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రకటించిన విధంగా విద్యారంగానికి కనీసం గా 15% నిధులు కేటాయించాలని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలని రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు కళాశాలలు విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ పబ్లిక్ స్కూల్ స్థాపన యత్నాలను విరమించుకొని అన్ని ప్రభుత్వ పాఠశాలలను సెమి రెసిడెన్షియల్ గా మార్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి పి బిక్షం, డిటిఎఫ్ నాయకులు బొల్లెద్దు వెంకటేశ్వరరావు ,కొచ్చర్ల వేణు, మున్నూరు నాగన్న, నకిరేకంటి వెంకన్న,బి దేవేందర్,ఏ రాంసింగ్, బి క్రాంతి కుమార్ , ఫజల్ అబ్ ఖాన్ , ఎం.డి సాహెబ్ అలీ,దామల్ల వెంకన్న, వి సైదులు, ఐ యాదగిరి, జె అబ్రహం, కెనడి ,టిపిటిఎఫ్ నాయకులు శిరగాని యాకయ్య, శీను, పి వై ఎల్ బాధ్యులు రవి, పి డి ఎస్ యు విద్యార్థి సంఘ నాయకులు ఎర్రా అఖిల్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నాంపల్లి, మే,30(ప్రజాజ్యోతి): మండలంలోని చిట్టెంపహాడ్ నుంచి నేమిల్లగూడెం వరకు సిసి రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు



కోరే దేవేంద్ర సైదులు, నారాయణరెడ్డి పాల్గొని మాట్లాడుతూ నాణ్యతతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. గ్రామాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అమరావది యాదయ్య మరియు వార్డ్ మెంబర్లు రాణి, సీరియల, యాదమ్మ, రాము, రోడ్డు వరకు కాంట్రాక్టర్ సర్కార్ నాయక్ మరియు గ్రామ పెద్దలు సైదులు, యాదయ్య, వెంకటరాములు,భాస్కరయ్య, పర్వతాలు, ఈదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# త్రిబుల్ ఐటీ కి ఎంపికైన నోముల శ్రీనిత..

**నూతనకల్ .. మే 30 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రానికి చెందిన నాగార్జున ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని నోముల శ్రీనిత శనివారం విడుదల చేసిన త్రిబుల్ ఐటీ ఫలితాల్లో మహబూబా నగర్ త్రిబుల్ ఐటీ లో ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యను అభ్యసించి త్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం గర్వ కారణమని త్రిబుల్ ఐటీ కి ఎంపికైన విద్యార్థిని అభినందించారు కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కొయ్య కాళ్లు కాల్చడంతో పర్యావరణానికి తీరని నష్టం....

**మోతె, మే 30 (ప్రజా జ్యోతి):**

యాసంగి వరి కోతలు పూర్తికావడంతో రైతులు వానాకాలం సాగుకు సన్నద్ధమవుతున్నారు. ఈ క్రమంలో పొలాల్లో మిగిలిన వరి కొయ్యలు, గడ్డి వ్యర్థాలకు నిప్పంటించడం వల్ల పర్యావరణానికి, వ్యవసాయ భూములకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అవగాహన లోపంతో కొంతమంది రైతులు వరి కొయ్యలను దున్ని భూమిలో కలపకుండా కాల్చివేస్తున్నారు. దీంతో వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు భూమి సారవంతత దెబ్బతింటోంది. నత్రజని, ఫాస్పరస్ వంటి ముఖ్యమైన పోషకాలు నశించి, భవిష్యత్ పంటల దిగుబడులపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. వరి కొయ్యలను కాల్చడం వల్ల నేలలో ఉండే సూక్ష్మజీవులు, పంటలకు మేలు చేసే జీవరాశులు నశిస్తున్నాయి. అలాగే పాములు, ముంగిసలు, ఉడుములు, తొండలు తదితర జీవులు మంటల్లో చిక్కుకుని మరణించే ప్రమాదం ఉంది. దీనివల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతిని వ్యవసాయ వ్యవస్థపై ప్రభావం పడుతుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా, పొలాల సమీపంలో నిల్వ ఉంచిన ధాన్యం, ఆలస్యంగా



కోతకు వచ్చే పంటలు కూడా అగ్ని ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. ఇటీవల ఉర్లుగొండ గ్రామ పరిధిలో కొయ్య కాళ్లు కాల్చిన మంటలు వ్యాపించి కొందరు రైతులకు చెందిన పంపు మోటార్లు, పైపులు, స్టార్టర్ పెట్టెలు, విద్యుత్ వైర్లు పూర్తిగా కాలిపోయినట్లు సమాచారం. కాబట్టి వ్యవసాయ శాఖ అధికారులు, మండల అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని, పర్యావరణాన్ని కాపాడటంతో పాటు రైతులకు జరిగే నష్టాలను నివారించాలని రైతులు కోరుతున్నారు.

# మాజీ ఎమ్మెల్యే నరసింహులు దిష్టిబొమ్మ దగ్ధం

**నాగార్జునసాగర్ మే 30 ప్రజా జ్యోతి**

తెలంగాణ పదంపై అనుచిత వ్యాఖ్యలు సరికాదని తెలంగాణ ఉద్యమకారుల మహిళా అధ్యక్షులు జానకి రెడ్డి అన్నారు, శనివారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ ఆదేశాల మేరకు,ఉద్యమకారుల రాష్ట్ర మహిళా అధ్యక్షులు రాయితీ జానకి రెడ్డి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ హిల్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే నరసింహులు దిష్టిబొమ్మనుదహనం చేశారు,ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జానకి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అనే పదమే డిక్షనరీలో లేదు అని మాట్లాడటం బక్కని నరసింహులు మూర్ఖత్వానికి పరాకాష్ట.కోట్లాది మంది ప్రజల దశాబ్దాల ఆకాంక్ష,ఎందరో అమరవీరుల బలిదానాల ఫలంగా సాధించిన తెలంగాణను అవహేళన చేసే హక్కు ఎవరికీ లేదు,తెలంగాణ అస్తిత్వాన్ని, ప్రజల భావోద్వేగాలను కించపరిచేలా మాట్లాడిన నరసింహులు కంటే పెద్ద మూర్ఖుడు ఈ రాష్ట్రంలోనే లేడు.ఇలాంటి అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ సమాజం ఎన్నటికీ క్షమించదు,అని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ జి,ముఖ్య నాయకులు తెలంగాణ సత్యం,దేశ్ నాయక్, గోపిశెట్టి నరసింహ,చంద్ర మౌళి,రెడ్డి నరసింహ,కాటు కృష్ణ,నగేష్,ఉక్కు, వేణుగోపాలరావు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# యాజమాన్యాలు మొండివైఖరి వీడాలి...సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం

రాజాపేట:మే 30(ప్రజా జ్యోతి )రాజపేట మండలం రఘునాథపురం, భావన రుషి చేనేత కార్మికుల సమ్మె శనివారం 9వ రోజుకు చేరుకుంది, యజమానుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో భావన రుషి చేనేత కార్మికులు దీక్ష చేశారు.



సమ్మెకు సంఘీభావం తెలపడానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం పాల్గొని మాట్లాడారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ధరలు పెంచాల్సి ఉన్న యాజమాన్యాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మొండి వైఖరి వీడాలని విమర్శించారు. వారం రోజులుగా సమ్మె జరుగుతున్న యాజమాన్యాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. రోజు పని చేస్తే గాని పూట గడవని చేనేత కార్మికులు వారం రోజులుగా సమ్మె చేస్తున్న నేత కార్మికులకు, గత ఆరు సంవత్సరాలుగా కూలి రేట్లు పెంచకపోవడం విడ్డూరమని ఈ గత ఆరు సంవత్సరాల లో నిత్యవసర సరుకులు రోజురోజుకి పెరుగుతున్న నైపద్యంలో కార్మికులు చేస్తున్న పనికి ప్రతిఫలం మాత్రం శూన్యంగా మారిందన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ధరలు పెంచాల్సిన యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని అన్నారు, యాజమాన్యాలు స్పష్టత ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. నిత్యవసర సరుకులతో పాటు పెట్రోల్ డీజిల్ ధరలు కూడా రెండింతలు అయ్యాయని ఇప్పటికైనా యాజమాన్యాలు నేత కార్మికుల సమస్యను మానవత దృక్పథంతో అర్థం చేసుకొని కూలి రేట్ల ధరలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. సమ్మెలో పాల్గొని భావన రుషి కార్మిక సంఘానికి సంఘీభావం తెలిపారు . ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మూల పోచయ్య, గణపురం నర్సింలు, దాసరి రమేష్, బల్ల శ్రీనివాస్, మదనాల వెంకటేష్,మదనాల శంకర్ పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం నందికొండ కార్యదర్శిగా బుషరాజుల కృష్ణయ్య



**నాగార్జునసాగర్ మే 30 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ తెలంగాణ ఉద్యమకారుల పోరం నూతన కార్యదర్శిగా శ్రీ బుషరాజుల కృష్ణయ్య ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,శనివారం నాగార్జునసాగర్ హిల్ కాలనీలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశం ఘనంగా జరిగింది,ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షులు జానకి రెడ్డి హాజరై ముఖ్య అతిథులుగా పాల్గొని కృష్ణయ్య కి నియామక పత్రాన్ని అందజేసి,ఘనంగా సత్కరించారు.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను గుర్తించి,వారిని సంఘటితం చేయడమే లక్ష్యంగా ఫోరం పనిచేస్తోందని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు జాప్యంపై నమిలే రైతుల ధర్నా

**రాజాపేట, మే 30(ప్రజా జ్యోతి )**

కొనుగోలు కేంద్రాల వద్ద పేరుకుపోయిన ధాన్యం -- ఆందోళనలో అన్నదాతలు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం రాజాపేట మండలంలోని నమిలే గ్రామ రైతులు రాస్తారోకో నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం నిల్వ ఉండిపోవడం, తూకం ప్రక్రియ ఆలస్యం కావడం, తరుగు పేరుతో ఇబ్బందులు పెట్టడం వంటి సమస్యలపై రైతులు నిరసన వ్యక్తం చేశారు.ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో రైతులు నమిలే క్రాస్ రోడ్ పై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల నినాదాలతో ప్రాంతం మారుమోగింది.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, పంటను విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి వారాల తరబడి ఎదురుచూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల భయంతో రాత్రింబవళ్లు ధాన్యం కుప్పల వద్దే కాపలా కాస్తున్నామని తెలిపారు. వర్షం కురిస్తే ధాన్యం తడిసి నాణ్యత దెబ్బతిని భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో సరిపడా సిబ్బంది లేకపోవడం, గన్నీ సంచుల కొరత, రవాణా వాహనాల సమస్యల కారణంగా కొనుగోళ్లు నెమ్మదిగా సాగుతున్నాయని రైతులు ఆరోపించారు. ధాన్యం తూకం వేసిన తర్వాత కూడా మిల్లులకు తరలించడంలో ఆలస్యం జరుగుతోందని, దీంతో కొత్తగా వచ్చే రైతుల ధాన్యం నిల్వ



చేసేందుకు స్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

రాస్తారోకో కారణంగా కొంతసేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో చర్చలు జరిపారు. రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు.అయితే హామీలతో సరిపెట్టకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. కొనుగోళ్లు వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేసి కొనుగోలు చేయాలని కోరారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధికి నైపుణ్యాల బాట

## మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం

## కోదాడలో ఎలిప్ సంస్థ 'ర్యాంప్ ట్రైనింగ్ ప్రోగ్రాం'కు శ్రీకారం

**కోదాడ టౌన్, మే 30 (ప్రజా జ్యోతి):**

కోదాడ, శనివారం: మహిళల ఆర్థిక స్వావలంబనకు, స్వయం ఉపాధి అవకాశాల పెంపుకు తోడ్పడే లక్ష్యంతో ఎలిప్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాంప్ ట్రైనింగ్ ప్రోగ్రాం కింద 15 రోజుల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం శనివారం కోదాడ పట్టణంలోని గాంధీ పార్క్ సమీపంలో ఉన్న సమ భావన మహిళా సంఘం కార్యాలయంలో ఘనంగా ప్రారంభమైంది.

స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులను ఉపాధి నైపుణ్యాలతో తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమంలో మహిళలకు కుట్టు మిషన్ నిర్వహణ, యూనిఫాంల తయారీ, వస్త్రాల కొలతలు, కటింగ్, స్టిచింగ్ తదితర అంశాలపై ప్రాయోగికంగా శిక్షణ అందించనున్నారు. ముఖ్యంగా బి స్కూల్ యూనిఫాంల తయారీకి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్పించడం ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ విద్యావతి, ప్రాజెక్టు కోఆర్డినేటర్ లలిత, సాహితి సంస్థ అధ్యక్షులు రమాదేవి ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన ఏపీఎం వెంకన్న, సీసీ పరిమళ మాట్లాడుతూ మహిళలు నైపుణ్యాభివృద్ధి శిక్షణలను సద్వినియోగం చేసుకుని కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

అనంతరం ట్రైనర్ కే. మౌనిక శిక్షణ కార్యక్రమం యొక్క లక్ష్యాలు, శిక్షణ విధానం, భవిష్యత్ ఉపాధి అవకాశాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ 15 రోజుల శిక్షణ అనంతరం మహిళలు స్వయంగా కుట్టు పనులు చేపట్టి ఆదాయ మార్గాలను పెంపొందించుకునే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఇలాంటి ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణలు తమకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు దోహదపడే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

హైలైట్స్

కోదాడలో ఎలిప్ సంస్థ ఆధ్వర్యంలో 15 రోజుల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం

స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ప్రాయోగిక శిక్షణ

బి స్కూల్ యూనిఫాంల తయారీపై ప్రత్యేక అవగాహన

మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా కార్యక్రమం

విద్యావతి, లలిత, రమాదేవి ఆధ్వర్యంలో శిబిరం ప్రారంభం

ఏపీఎం వెంకన్న, సీసీ పరిమళ, ట్రైనర్ కే. మౌనిక పాల్గొన్నారు.





# వాహన పత్రాలు లేని 15 వాహనాలు పట్టివేత



**నిడమనూరు,మే30(ప్రజాజ్యోతి) :**

నేర నియంత్రణలో భాగంగా నల్గొండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, హాలియా సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ సతీష్ రెడ్డి పర్యవేక్షణలో భాగంగా నిడమానూరు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి నిడమానూరు 167 హైవే మీద ప్రత్యేక నాకాబందీ నిర్వహించారు.ఈ సందర్భంగా నాకాబందీ లో భాగంగా వాహనాల తనిఖీలు చేపట్టగా,నంబర్ ప్లేట్లు లేకుండా తిరుగుతున్న 15 వాహనాలను గుర్తించి నిడమానూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయా వాహనాల పత్రాలు,యాజమాన్య వివరాలు పరిశీలించి మోటారు వాహన చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకోనున్నట్లు హలియ సీఐ ,ఎస్ఐ లు తెలిపారు.అదేవిధంగా వాహనదారులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు,డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్,ఇతర వాహన పత్రాలను వెంట ఉంచుకొని వాహనాలు నడపాలని నిడమానూరు ఎస్ఐ విజయ్ సూచించారు.

# నిడమనూరు తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన వీఏవోలు

**నిడమానూరు,మే30(ప్రజాజ్యోతి):**

నిడమానూరులో వీఏవోల ధర్నా శనివారం 13వ రోజుకు చేరింది. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ వీఏఓలు మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా విఏఓలు మాట్లాడుతు ప్రభుత్వం వీఏవోల పట్ల నిరంకుశంగా వ్యవహరించడం సరికాదని అన్నారు.వారి సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వీఏవోల సంఘం అధ్యక్షురాలు సఫియా, మండలంలోని వీఏఓలు పెద్ద సంఖ్యలో తదితరులు,పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే కఠిన చర్యలు

నిడమానూరు,మే30(ప్రజాజ్యోతి):రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను ఎంఆర్పీ ధరలకే అందించాలని మండల వ్యవసాయ అధికారి మునికృష్ణయ్య దుకాణదారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిడమనూరులో విత్తన దుకాణాలను తనిఖీ చేశారు .ఎరువులను ప్రభుత్వ యాప్ ద్వారానే విక్రయించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని, నిరాకరిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.



# నంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్..

## వన్‌టౌన్ పోలీసుల ప్రత్యేక తనిఖీల్లో నంబర్ ప్లేట్, సైలెన్సర్ మార్పిడి చేసిన 35 వాహనాల స్వాధీనం..

## నంబర్ ప్లేట్ తప్పనిసరి.. వాహనదారులకు పోలీసుల హెచ్చరిక..

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు..

## డిఎస్పి కొలను శివరాం రెడ్డి.







నల్గొండ టౌన్ మే 30, (ప్రజా జ్యోతి): నల్లగొండ పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, డీఎస్పీ శివరామ్ రెడ్డి సూచనలతో వన్‌టౌన్ సీఐఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్‌లు లేకుండా రోడ్లపై సంచరిస్తున్న వాహనాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.తనిఖీల్లో భాగంగా నంబర్ ప్లేట్‌లు లేని, మరియు సైలెన్సర్‌లను మార్పిడి చేసి అధిక శబ్దం కలిగిస్తున్న వాహనాలను పోలీసులు తనిఖీ చేసి35 వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.వాహనాలకు తప్పనిసరిగా నంబర్ ప్లేట్‌లు అమర్చుకోవాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని పోలీసులు సూచించారు. ప్రజల భద్రత, నేరాల నియంత్రణ మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పు అని సి ఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్సై లు లచ్చిరెడ్డి,వెంకన్న, ఏ ఎస్సై లు, వెంకట్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నలుగురు డిప్యూటీ సీఎంలకు డీకే విముఖత..

## మంత్రివర్గంలో వీరికి ఛాన్స్

**బెంగళూరు:**

కర్ణాటక ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టనున్న డీకే శివకుమార్ తన క్యాబినెట్‌లో నలుగురు ఉప ముఖ్యమంత్రుల ప్రతిపాదనతో విభేదించినట్టు తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం తన నిర్ణయాన్ని ఆయన కేంద్ర అధిష్ఠానానికి తెలియజేశారు. కర్ణాటక కాంగ్రెస్‌లో చాలామంది సీనియర్లు ఉన్నందున కొందరిని మాత్రమే ఉపముఖ్యమంత్రులుగా ఎంపిక చేయడం వల్ల పార్టీ శ్రేణులో అసంతృప్తి తలెత్తవచ్చని పార్టీకి ఆయన వివరించినట్టు తెలుస్తోంది.

## సీఎల్‌పీ సమావేశం

సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు అప్పగించాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం తీసుకోవడంతో కర్ణాటకలో అధికార పంపకాలకు సంబంధించిన ఒప్పందంపై చాలాకాలంగా వినిపిస్తున్న ఊహాగానాలకు తెరపడింది. జూన్ 3న డీకే శివకుమార్.. కొత్త సీఎంగా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉంది. ప్రభుత్వ ఏర్పాటు, పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంపై సీనియర్ నేతలతో పార్టీ అధిష్ఠానం సంప్రదింపులు కూడా సాగిస్తోంది. ఈ నేపథ్యంలో కీలకమైన కాంగ్రెస్ లెజిస్లేటర్ పార్టీ (సీఎల్‌పీ) సమావేశం శనివారం మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో అసెంబ్లీ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో సీఎల్‌పీ నేత ఎన్నిక జరుగుతుంది. ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తుమకూరు నుంచి నేరుగా సీఎల్‌పీ సమావేశానికి రానున్నారు. ఇటీవలే కన్నుమూసిన మాజీ మంత్రి కె.వెంకటరమణప్పకు నివాళులర్పించేందుకు ఆయన తుమకూరు వెళ్లారు.

## కొద్ది మందితోనే డీకే ప్రమాణస్వీకారం

జూన్ 3న డీకే శివకుమార్‌తో పాటూ కొద్ది మంది మంత్రులే ప్రమాణస్వీకారం చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నారు. రాష్ట్ర నాయకత్వం, కాంగ్రెస్ అధిష్ఠానం మధ్య సంప్రదింపుల అనంతరమే తదుపరి మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అంటున్నారు. కర్ణాటక అసెంబ్లీలో 32 మందిని మంత్రివర్గంలోకి తీసుకునే వీలుంటుంది.

## పరిశీలనలో కీలక మంత్రులు

మంత్రివర్గం కూర్పుపై చర్చలను కాంగ్రెస్ అధిష్ఠానం ముమ్మరం చేసినట్టు పార్టీ వర్గాల సమాచారం. పలువురు సీనియర్ మంత్రులను క్యాబినెట్‌లోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. వారిలో ఎంబీ పటేల్, జి.పరమేశ్వర, కేజీ జార్జి, ప్రియాంక్ ఖర్గే, యతీంద్ర సిద్ధరామయ్య, కేబీ గౌడ, లక్ష్మీ హెబ్బాల్కర్, బి సురేష్, సంతోష్ లాడ్ పేర్లు ఉన్నాయి. అసెంబ్లీ స్పీకర్ పదవికి రేసులో సీనియర్ మంత్రులు హెచ్‌ఎం మునియప్ప, హెచ్‌కే పటేల్ ఉన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్టానం, శివకుమార్, సిద్ధరామయ్య మధ్య సంప్రదింపుల ఆధారంగానే మంత్రివర్గం తుది కూర్పు ఉంటుందని చెబుతున్నారు.

# ఉగ్ర కుట్ర భగ్నం.. పాక్ ఐఎస్ఐతో సంబంధాలున్న 9 మంది అరెస్టు

**ఇంటర్నెట్ డెస్క్:**

దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఉగ్రదాడులను సిద్ధమైన 9 మందిని ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ, అండర్‌వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంతో నిందితులకు సంబంధాలు ఉన్నాయని తెలిపారు. నిందితులు ఢిల్లీ, ముంబై, పంజాబ్ ప్రాంతాలకు చెందిన వారని చెప్పారు. వీరిలో కొందరు విదేశీయులు కూడా ఉన్నారని అన్నారు.